ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. హిందూత్వం ఎవరికీ వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోతుందని ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ అన్నారు.

2. న్యూఢిల్లీలో రేపు జరిగే ఆరోగ్య మంథన్ 2026 కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా పాల్గొంటారు.

3. దేశ వ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పీజీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి.

4. ఆసియా క్రీడల్లో భాగంగా పురుషుల రోయింగ్ డబుల్స్ కల్స్ విభాగంలో సత్నం సింగ్ - సల్మాన్ ఖాన్ జోడి కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

---------------------------------------

**VP-HINDUTVA BOOK**

హిందూత్వం ఎవరికీ వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోతుందని ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో 'విశ్వసంచార్ హిందూత్వ కా అనే పుస్తకాన్ని ఉప రాష్ట్రపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశపు గొప్ప నాగరికతా వారసత్వాన్ని చదవాలని, ప్రశ్నించాలని, అర్థం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. 1948లో స్థాపించిన 'సప్తాహిక్ వివేక్' పత్రిక సుదీర్ఘ చరిత్రను, మహారాష్ట్ర సామాజిక, సాంస్కృతిక, ప్రజా జీవితంతో దానికి ఉన్న అనుబంధాన్ని కూడా రాధాకృష్ణన్ ప్రస్తావించారు. భారత్ సంస్కృతి, జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలు, ముఖ్యమైన సామాజిక

అంశాలపై పుస్తకాలు, పరిశోధనాత్మక సాహిత్యాన్ని ప్రచురించే దాని సంప్రదాయాన్ని ఆయన అభినందించారు. 1925లో నాగ్పూర్ లో డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సేవ్ సంఘ్ RSS శతాబ్ది ఉత్సవాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ పుస్తక ప్రచురణ ఎంతో సకాలంలో జరిగిందని ఉపరాష్ట్రపతి అన్నారు.

**NSD**

-------------------------

**PRALHAD JOSHI-SEVA CHALLENGE**

విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి రేపు బెంగళూరులో 'సేవా ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్'ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం యువతను వారి సమాజంలో వారు చూసే సమస్యలను గుర్తించి, పరీక్షించి, మెరుగుపరిచి, అమలులోకి తీసుకురాగల పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తుందని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఛాలెంజ్‌లో పాఠశాలలు, పారిశ్రామిక శిక్షణా సంస్థలు, పాలిటెక్నిక్‌లు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుండి యువత పాల్గొంటారు. ఈ ఛాలెంజ్ 'స్వచ్ఛమైన, సుస్థిర భారత్', 'సంపన్న రైతులు', 'సంపన్న భారత్', 'ఆరోగ్యకరమైన సమ్మిళిత భారత్', 'విద్యావంతులైన, నైపుణ్యం కలిగిన భారత్', 'సురక్షిత భారత్' అనే ఐదు జాతీయ ఇతివృత్తాలపై దృష్టి సారిస్తుంది. ఈ పోటీ జాతీయ ఫైనల్ డిసెంబర్‌లో న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ ఛాలెంజ్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, విశ్వవిద్యాలయ నిధుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

**NSD**

-------------------------

**NADDA - AROGYA MANTHAN**

న్యూఢిల్లీలో రేపు జరిగే 'ఆరోగ్య మంథన్ 2026' కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన ఎనిమిదేళ్లు, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఐదేళ్ల

ఉత్సవాల్లో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భరోసా, డిజిటల్ ఆరోగ్యం వంటి కీలక అంశాలపై దృష్టి సారించే చర్చలు ఉంటాయి. భారతదేశ డిజిటల్ ఆరోగ్యం, ఆరోగ్య భరోసా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో 'ఆరోగ్య మంథన్ 2026'లో అనేక కార్యక్రమాలను కూడా ప్రారంభించనున్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఏబీ పీఎం-జేఏపై, ఏబీడీఎం కింద వివిధ విభాగాలలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కూడా గుర్తించనున్నారు.

**NSD**

--------------------------

**PM 25 YEARS-MISSION KARMAYOGI**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'జన సేవ సే దేశ్ సేవ' అనే మంత్రంతో, అలుపెరుగని నిబద్ధతతో కూడిన తన ప్రస్థానంలో 25 ఏళ్ల ప్రజా సేవను పూర్తి చేసుకుంటున్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. సర్వతోముఖాబివృద్ధి, సాధికారత ద్వారా ప్రజల జీవితాలను మార్చే దిశగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వ అధికారుల సామర్థ్యాన్ని, నైపుణ్యాలను బలోపేతం చేయడం, సివిల్ సర్వీసులను మరింత అందుబాటులో తేవడమే లక్ష్యంగా మిషన్ కర్మయోగి 2020లో ప్రారంభించారు. మిషన్ కర్మయోగి కింద ఉన్న ఐగాట్ ప్లాట్‌ఫామ్‌లో 1.70 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులు ఉన్నారు.

**NSD**

--------------------------

**REV CDS - DEFENCE SUMMIT**

యుద్ధ స్వరూపంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా భారతదేశ రక్షణ సేకరణ వ్యవస్థ వేగంగా మారాల్సిన అవసరం ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి చెప్పారు. న్యూఢిల్లీలో ఒక మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ,

రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో సాంకేతికత, డేటా, పరిశ్రమల సమన్వయం ప్రాముఖ్యతను సీడీఎస్ ప్రముఖంగా ప్రస్తావించారు. యుద్ధభూమిలో కొత్త ఆయుదాలను సమకూర్చడానికి, మరమ్మతులు చేయడానికి అవసరమైన సాధనాలు ఉండాలని చెప్పారు. ఏఐ టెక్నాలజీ గురించి మాట్లాడుతూ, ఇంటెలిజెన్స్, విశ్లేషణ, మిషన్ ప్లానింగ్, లాజిస్టిక్స్, వార్ గేమింగ్, నిర్ణయ మద్దతులో ఏఐ ఉపయోగం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

**NSD**

-------------------------

**INDIA-US YUDH ABHYAS**

ప్రస్తుతం జరుగుతున్న భారత్-అమెరికా సంయుక్త సైనిక విన్యాసాలు 'యుద్ధ అభ్యాస్ 2026'ను వీక్షించేందుకు భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈరోజు రాజస్థాన్‌కు చేరుకున్నారు. ఇరు సైన్యాలు వ్యూహాలు, పద్ధతులు, విధానాలను పంచుకోవడానికి, అలాగే విభిన్న భూభాగాలు, కార్యాచరణ వాతావరణంలో సమన్వయ సైనిక కార్యకలాపాలు చేపట్టే తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి ఇది ఒక అవకాశాన్ని కల్పిస్తుంది.

**NSD**

-------------------------

**NEET PG-RESULT**

దేశ వ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పీజీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను ఈరోజు మధ్యాహ్నం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ విడుదల చేసింది. ఆగస్టు 30న నిర్వహించిన నీట్- పీజీ పరీక్షకు 2 లక్షల 65 వేల 960 మంది హాజరయ్యారు.

**NSD**

-------------------------

**BRICS -THEATRE FESTIVAL**

BRICS నాటకోత్సవం వచ్చే నెల 12 నుండి 14 వరకు న్యూఢిల్లీలో జరగనుంది. ఈ మూడు రోజుల ఉత్సవానికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా NSD ఆతిథ్యం ఇవ్వనుంది. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ మాట్లాడుతూ... ఉమ్మడి కథలు, ఉమ్మడి భవిష్యత్తు అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ ఉత్సవం, వివిధ రకాల నాటక రంగా సంప్రదాయాలను చాటిచెబుతూనే, మానవ సంబంధాలను, ప్రజల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని అన్నారు.

**NSD**

---------------------------

**WB- ADANI AROGYAMANDIR HOSPITAL**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువెందు అధికారి సమక్షంలో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ఈరోజు న్యూ టౌన్‌లోని బెంగాల్ సిలికాన్ వ్యాలీలో 2 వేల పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. దేశంలోనే ఈ తరహా ఆసుపత్రి ఇదే మొదటిది అవుతుందని ముఖ్యమంత్రి సువేంధు అధికారి తెలిపారు. దీనిలోని 2,000 పడకలలో, 1000 పడకలను పేద, నిరుపేద రోగుల కోసం కేటాయిస్తారు, మిగిలిన పడకలను వాణిజ్యపరంగా వినియోగిస్తారు. రాబోయే కొన్నేళ్లలో పశ్చిమ బెంగాల్‌లోని వివిధ రంగాలలో అదానీ గ్రూప్ లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనుందని అదానీ తెలిపారు. మల్టీ-స్పెషాలిటీ 'అదానీ ఆరోగ్య మందిర్' కోసం తమ గ్రూపు రూ. 4,000 కోట్లు ఖర్చు చేస్తుందని, 10,000 ఉద్యోగాలను కల్పిస్తుందని కూడా ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**ASIAN GAMES**

జపాన్ లోని నగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భాగంగా ఈరోజు పురుషుల రోయింగ్ డబుల్స్ కల్స్ విభాగంలో సత్నం సింగ్ - సల్మాన్ ఖాన్ జోడి కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

ఈ విభాగంలో భారత్ కు పతకం రావడం ఇదే మొదటిసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందిస్తూ ట్వీట్ చేశారు. అలాగే షూటింగ్ మిక్స్ డ్ స్కీట్ టీమ్ విభాగంలో అనంత్ జీత్ సింగ్ నరుకా, పరిణాజ్ ధాలివాల్ జోడి కాంస్యం గెలుచుకుంది. ఈ విభాగంలో కూడా పతకం రావడం ఇదే తొలిసారి. దీంట్లో స్వర్ణం జోడి స్వర్ణం గెలుచుకోగా, సౌత్ కొరియాతో భారత్ గట్టి పోటి ఇచ్చి టై బ్రెక్ లో ఓడిపోవడంతో కాంస్యం దక్కింది. అలాగే మహిళల బాక్సింగ్ లో భారత క్రీడాకారిణి పర్వీన్ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నారు.

**NSD**

--------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. కాగా నెలవారీగా ప్రసారమయ్యే ఈ రేడియో కార్యక్రమంలో ఇది 138వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్సైట్లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఓ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

**NSD**

--------------------------

**RAILWAYS - BRIDGE PROJECT**

పశ్చిమ రైల్వేలోని వడోదర డివిజన్‌లో ఉన్న అలకాపురి వద్ద నాలుగు లేన్ల రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి భారతీయ రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వ్యయం 166 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని, ఈ వ్యయాన్ని రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సమానంగా భరిస్తాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

రైల్వే కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా, మెరుగైన మరింత సమర్థవంతమైన క్రాసింగ్ సౌకర్యాన్ని ఈ ROB అందిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**-------------------------**

**FICCI-POWER**

విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్త జాతీయ విద్యుత్ విధానాన్ని రూపొందిస్తోందని కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శి పంకజ్ అగర్వాల్ తెలిపారు. 'విశ్వసనీయమైన, సరళమైన మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను నిర్మించడం' అనే అంశంపై ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 2వ భారత విద్యుత్ రంగ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ ఏడాది జనవరిలో మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదాను పంపిణీ చేసిందని చెప్పారు. మంత్రిత్వ శాఖ భాగస్వాముల వ్యాఖ్యలు, పరిశీలనలను సమీకరించి, వాటిని పొందుపరిచి, క్యాబినెట్ పరిశీలన కోసం పంపిందని అగర్వాల్ తెలిపారు.

**NSD**

**-------------------------**

**SANJIO EP-I**

**24-09-2026**

**PM 25 YEARS-MISSION KARMAYOGI FOR EVENING BULLETIN**

Prime Minister Narendra Modi is completing 25 years in public service, a journey defined by the mantra of Jan Seva Se Desh Seva, and a relentless commitment that continues. Guided by this vision for Seva and Sushasan, the Government has been ceaselessly working towards achieving the goal of a Viksit Bharat by 2047. Through inclusive development and social empowerment, this dedication is transforming lives. Today, in our special series, we bring you an instance of how this vision has been translated into action through the Mission Karamyogi.

**V/C- AKSHIT (ENG-HIN)**

***Mission Karmayogi was launched in September 2020 envisioning***

***a future-ready civil service rooted in Indian ethos, with a global perspective. Mission Karmayogi is aimed at strengthening the capacity and skills of government officials and making civil services more citizen-centric. The programme seeks to move civil services from a rules-based to a roles-based approach, with the objective of placing the right person in the right role at the right time. The iGot platform under Mission Karmayogi has over 1.70 crore registered users and it hosts over 6500 courses across domain, functional and behavioural competencies. The courses on the portal include more than 200 courses on AI and Emerging Technologies designed to equip government officials with essential digital knowledge and skills. Prime Minister Narendra Modi lauded the iGOT platform and said that through Mission Karmayogi government's goal is to create human resources that would become the driving force of the country's development.***

***BYTE- NARENDRA MODI***

***(https://youtu.be/HSijXopU898?si=fk8U0wS5qhVxooSq)***

***Talking to Akashvani News, Chairperson of Capacity Building Commission, S Radha Chauhan said that Mission Karmayogi was established with the vision of achieving the aspirational goals of a Viksit Bharat 2047 in a timely and high-quality manner to ensure the delivery of quality services to citizens.***

***BYTE- RADHA CHAUHAN (1.07 TO 1.45)***

***(https://youtu.be/1mn2yXJAeS8?si=4YKHJMWhbpkqAUng)***

***All Central Government employees and officers of the All India Services (AIS) are required to complete prescribed courses on iGOT annually, which get captured in their Annual Performance Appraisal Reports. The Mission is expected to strengthen the skills of government officials, improve service delivery and enhance citizens' experience in dealing with public authorities. AKSHIT VEDYAN, AKASHVANI NEWS, DELHI***

**AKSHIT/1513 HRS**

**SANJIO** **EP-1**

**24.09.2026**

**INDIA-US YUDH ABHYAS**